క్లుప్తంగా

పింఛన్ల పంపిణీ పరిశీలన



పెన్షన్ నగదును అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల అందించే పెన్షన్లను అందరికీ అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. బుధవారం పేరాలలోని ఆంధ్రరత్న నగర్ సచివాలయం పరిధిలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ పరిశీలించారు. పెన్షన్ తీసుకునేందుకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, షామియానా, కుర్చీలు వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వార్డుల వారీగా అందిస్తామన్నారు. నడవలేనివారు, అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉన్న వారికి సచివాలయ సెక్రటరీల ద్వారా ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తామని తెలిపారు.

బైక్ అదుపుతప్పి ఇరువురికి గాయాలు

బల్లికురవ: బైకుపై వివాహానికి వెళుతుండగా మలుపులో అదుపుతప్పి ఇరువురు గాయాల పాలయ్యారు. పల్నాడు జిల్లా వినుకొండ సమీపంలోని ఉమ్మడివరం గ్రామానికి చెందిన వెంకటరమణ, మరో బాలుడు బంధువుల వివాహానికి మండలంలోని వల్లాపల్లి గ్రామానికి వివాహానికి బైకుపై వస్తున్నారు. అద్దంకి బ్రాంచ్ కాలువ వల్లాపల్లి లాకుల సమీపంలో బైకు అదుపుతప్పి ఏబీసీలో పడటంతో వెంకట రమణ తీవ్రగాయాల పాలయ్యాడు. బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. వెంకట రమణను గుంటూరు తరలించారు.

7న ఉగాది పురస్కారాలు

చీరాల అర్బన్: బత్తుల సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పండగ పురస్కరించుకుని ఈనెల 7న ఆదివారం రోటరీ క్లబ్‌లో ఉగాది పురస్కారాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల బ్రహ్మారెడ్డి, కార్యదర్శి వడలి రాధాకృష్ణ బుధవారం తెలిపారు. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన 9 మందికి పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు.



మార్టూరు సచివాలయం వద్ద వృద్ధుల అవస్థలు



అద్దంకిలో పింఛన్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు



పింఛన్ల కోసం ఎండలో కూర్చున్న వృద్ధులు

టీడీపీ పాపం.. పింఛనుదారులకు శాపం

● మొదటి రోజే పింఛన్‌దారులకు అవస్థలు

అద్దంకి: వలంటీర్ల ద్వారా పింఛన్లు పంచడానికి వీలు లేదని టీడీపీ చేసిన ఫిర్యాదులు వృద్ధుల పాలిట శాపంగా మారింది. గతంలో ఒకటో తేదీ తెల్లవారు జామునుంచే వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు ఇంటి వద్దకు వెళ్లి పంచే పింఛన్ మూడో తేదీన సచివాలయ అధికారుల చేత పంపిణీ చేయిస్తామని చెప్పారు. ఆ మాట ప్రకారం వృద్ధులు బుధవారం ఉదయమే సచివాలయాల వద్దకు చేరుకుని ఎదరు పింఛన్ కోసం చెట్ల కింద, మెట్ల కింద, అరుగులపై కూర్చుని ఎదురు చూశారు. బల్లికురవ, జె. పంగులూరు మండలాల్లో, అద్దంకి మునిసిపల్ పరిధిలో అధికారులు బ్యాంకు నుంచి నగదు తీసుకుని వస్తామని.. అప్పుడు పంపిణీ చేస్తామని చెప్పారు. తీరా మూడు గంటలు అయ్యే సరికి ఇంకా నగదు రాలేదని చెప్పడంతో చేసేది ఏమీ లేక తిరిగి వెళ్లిపోయారు.

ఇప్పుడే ఇలా ఉంది.. ప్రభుత్వ వస్తే ఇంకెలా ఉంటుందో..

టీడీపీ అధికారంలోకి రాకముదే ఇలా చేశారు. అధికారంలోకి వస్తే పింఛన్ దార్లకు ఇటువంటి అవస్థలు తప్పేలా లేవనుకుంటూ పింఛన్‌దారులు బాహాటంగానే చెప్పుంటూ వెళ్లారు. ఇక రేపైనా పింఛన్ల వస్తాయో లేదో? తెలియక వారు సతమతం అవుతున్నారు. అయితే కొన్ని చోట్ల సాయంత్రం పంపిణీ చేశారు.

వైద్యశాలల్లోని వారికి, ఇంట్లో మంచానికి పరిమితమైన వారి సంగతి?

అదిలా ఉంటే వైద్యశాలల్లో ఉన్న వారికి గతంలో వలంటీరు తమ సొంత ఖర్చులతో వెళ్లి పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు వారికి ఎవరు పింఛన్ ఇస్తారా? ఇవ్వరా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా టీడీపీ పింఛన్‌దారులను మండుటెండలో ఇబ్బందులకు గురిచేస్తోందని ప్రజల నుంచి విమ్మలు వెల్లువెత్తుతున్నాయి.

చీరాల రూరల్: ఉదయం నుంచి పింఛన్‌లు పంపిణీ చేస్తున్నారనే సమాచారంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఉదయం 10 గంటలకే సచివాలయాలకు ఆపసోపాలు పడుతూ చేరుకున్నారు. కానీ అక్కడికి వెళ్లిన వారికి సచివాలయాల సిబ్బంది.. ఇంకా బ్యాంకుల నుంచి డబ్బు రాలేదని, సాయంత్రం రావాలని చెప్పి వారందరినీ ఇళ్లకు పంపించారు. మరలా 3 గంటలకల్లా సచివాలయాలకు చేరుకున్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు వస్తే మాకు పింఛన్‌లు తీసేడంతో పాటు వలంటీర్లను కూడా తొలగిస్తారని వృద్ధులు ఆవేదనతో చెబుతున్నారు.

వలంటీర్లు ఉంటే మాకు ఈ కష్టాలు వచ్చేవి కావు

చీరాల టౌన్: గత ఐదేళ్లలో ఫించన్ కోసం ఏ నాడు ఇల్లు కదిలి రాలేదు. ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి ఉదయాన్నే పింఛన్ అందించే వారు. కానీ ఎన్నికల కారణంగా సీఎం జగనన్నకు చెడ్డపేరు తెచ్చేందుకు చంద్రబాబు, ఇతర పార్టీల నాయకులు కుయుక్తులు పన్ని వలంటీర్లతో పింఛన్ అందించకుండా చేశారు.

కారంచేడు: మండలంలోని 14 గ్రామాల పరిధిలో ఉన్న 12 గ్రామ సచివాలయాల పరిధిలో మొత్తం 5879 మందికి ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయం 5 గంటల నుంచే రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ జరిగేది. కానీ ప్రతిపక్షాల కుట్రతో ఈసీ ఆదేశాలతో వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేయడం లేదు. దీంతో గ్రామాల్లోని పండుటాకులు తమకు ప్రతి నెలా రావాల్సిన పింఛన్లు సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం కారంచేడు–1 గ్రామ సచివాలయంలో వారు పడిగాపులు పడుతున్న దృశ్యం హృదయ విదారకంగా మారింది. మళ్ళీ గత ప్రభుత్వంలో మాదిరిగా రోజుల తరబడి పంచాయతీ కార్యాలయాల వద్ద తిండి, నీళ్ళు లేకుండా ఇలా ఎదురు చూసే పరిస్థితులు వస్తాయా ఏంటి..? అని చర్చించుకుంటున్నారు.



బల్లికురవ: కేవీపాలెంలో సాయం కాలం..



జె. పంగులూరు: సచివాలయం వద్ద పడిగాపులు



మేదరమెట్లలో పింఛను అందుకుంటున్న దృశ్యం

చంద్రబాబు చేసిన తప్పుకు మాకు శిక్ష పడింది



ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి నాకు పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు చేసిన తప్పుకు మాకు శిక్ష పడింది. ఎండలో చాలా దూరం నుంచి సచివాలయం వద్దకు చేరాను.

– జంగం బాబు, మేరీ క్రిస్టియన్ పేట

మందులు కొనుక్కోవడానికి డబ్బు లేదు



పింఛన్ వస్తే మందులు కొనుక్కుందామనుకున్నా. ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీరు వచ్చి ఇచ్చేవారు. ఇప్పడేమైందో ఇక్కడికి రమ్మన్నారు. అడిగితే మరలా రండని చెబుతున్నారు. అసలు పింఛన్ ఇస్తారో లేదో.

– లక్ష్మమ్మ, అద్దంకి

ఇబ్బందిగా ఉంది



ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి తాము లేవకముందే తలుపులు తట్టి డబ్బులు ఇచ్చి వెళ్ళారు. ప్రస్తుతం ఎన్నికల సమయం కాబట్టి మాకు పింఛన్లు ఇచ్చే వలంటీర్లను తొలగించడం వలన మాకు ఇబ్బందిగా వుంది. మళ్ళీ పాత రోజులు గుర్తుకు వచ్చాయి.

– మల్లా సుబ్బరావమ్మ, కారంచేడు

మా ఉసురు చంద్రబాబుకు తగలకుండా పోదు,



(పంగులూరు): ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ తీసుకునేదానిని. ఈ నెల చంద్రబాబు పుణ్యమా అని ఎండల్లో పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఎండల్లో వచ్చిన మాకు కనీసం తాగటానికి నీరు కూడా అందుబాటులో ఉంచలేదు.

– షేక్ షకినమ్మ

గడచిన ఐదేళ్లుగా ఎంతో సౌకర్యంగా ఉంది



గడచిన ఐదేళ్లుగా వలంటీర్ల ద్వారా పింఛను అందుకున్నాం. మా ఒంట్లో ఓపిక లేని సమయాల్లో వాళ్ల నేరుగా ఇంటికి వచ్చి ఇచ్చేవారు. అటువంటిది చంద్రబాబు పుణ్యమా అని మాకు ఇబ్బందులు తప్పడం లేదు.

– కుక్కల అంకిరెడ్డి, రాజుబంగారుపాలెం

ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ముస్లిం యువకులతో హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): హిందువులు, ముస్లింల ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు అని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమి రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడులో ఎంపీటీసీ మస్తాన్‌వలి (ఒసామా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులోఅందరినీ ఆప్యాయంగా పలకరించి, ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుమాస్తాల సంఘం అధ్యక్షుడిగా పోలిశెట్టి సుధీర్



అధ్యక్ష, ఉపాధ్యక్షులు

అద్దంకి రూరల్: స్థానిక కోర్టు భవనాల ఆవరణలో బుధవారం జరిగిన న్యాయవాద గుమాస్తాల సంఘం కార్యవర్గ సమావేశంలో న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్షుడుగా పోలిశెట్టి సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా టి.దేవదాసు, సెక్రటరీగా ఉసురుపాటి అనిల్, జాయింట్ సెక్రటరీగా బి. ప్రభాకర్, ట్రెజరరీగా చెన్నుపల్లి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. అడ్వకేట్ పి. సతీష్ సమక్షంలో ఎన్నిక జరిగింది. నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు అభినందించారు.

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన సంతమాగులూరు ఎస్సీ కాలనీ వాసులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు బుధవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీ నాయకుడు జువ్విగుంట రామ్మోహన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ మండల కన్వీనర్ కైపు మహేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కలసి కట్టుగా పనిచేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, పార్లమెంట్ సభ్యుడు నందిగం సురేష్‌ను గెలిపించుకోవాలన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమాలోచన



పర్చూరులో సమావేశం అయిన యడం బాలాజీ, రావి రామనాథం బాబు

పర్చూరు (చినగంజాం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పర్చూరు పర్యటన పురస్కరించుకొని నాయకులు బుధవారం సమాలోచనలు జరిపారు. మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్ నివాసంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ, మాజీ సమన్వయ కర్త రావి రామనాథం బాబు సమావేశమయ్యారు. ఈ నెల 6,7 తేదీల్లో జగన్‌మోహన్ రెడ్డి బస్సుయాత్ర సందర్భంగా పర్చూరులో చేపట్టాల్సిన ఏర్పాట్లు గురించి చర్చించారు. యద్దనపూడి హరిప్రసాద్, కోట శ్రీనివాసరావు, నరిశెట్టి విపిన్ బాబు, కఠారి అప్పారావు, దాసరి వెంకటరావు, గాదె సురేష్, కొనకంచి సుబ్బారావు, లంకా శివ, హేమంత్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆఫీసర్‌గా గోపినాథ్



గోపినాథ్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ జీనా జేవియర్, వైస్ ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరి

చీరాల రూరల్: స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్లో ఎన్‌సీసీ మూడో ఆఫీసర్‌గా గొర్ల గోపినాథ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. మంగళవారం గోపినాథ్‌కు స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి సత్కరించారు. ఏడాది క్రితం ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ఎంపికైనట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఎన్‌సీసీ మూడో ఆఫీసర్‌గా రెండు నెలల పాటు నాగపూర్ కాంప్లెక్స్‌లో శిక్షణ పూర్తిచేసుకున్నట్లు చెప్పారు. స్కూలు ప్రిన్సిపాల్ జీనా జేవియర్, కరస్పాండెంట్ ఎలా ట్రిసా, వైస్ ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరి, పీఈటీలు బి. ధనుంజయ, విజయ నిర్మల అభినందనలు తెలిపారు.

చంద్రబాబువి సూపర్ ఫేక్ హామీలు

– ఎన్నికల ప్రచారయాత్రలో యడం బాలాజీ



పోలూరు ఎన్నికల ప్రచార యాత్రలో యడం బాలాజీ

యద్దనపూడి: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు నమ్మి మోసపోవద్దని, అవన్నీ సూపర్ ఫేక్ హామీలు మాత్రమేనని పర్చూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని పోలూరులో పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీకి మద్దతు ఇచ్చి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మళ్లీ సీఎం జగన్ అయితేనే పేదలకు మంచి జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబుకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆపేస్తాడన్నారు. రాజన్న బిడ్డగా జగన్ ప్రజలకు మరింత మేలు చేస్తాడని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబుకు పెద్దపెద్ద విమానాలు, సింగపూర్‌లు ఇష్టమైతే.. జగన్‌కు పేదప్రజల సంక్షేమం వారి కళ్లల్లో ఆనందం ఇష్టమన్నారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, యూత్ విభాగం అధ్యక్షుడు బొబ్బేపల్లి శ్రీకాంత్, ఎంపీటీసీ షేక్ ఖాసింవలి, దొడ్డా రవి, గనిపిశెట్టి రామకృష్ణ, రావిపాటి వీరయ్య, బిల్లా రంగా పోలూరు కోటయ్య, కుంచనపల్లి వీరనారాయణ, గల్లా రోశయ్య, కుంచనపల్లి రాంబాబు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో అన్ని రంగాల్లో విజయం



క్రికెట్ టోర్నమెంట్‌లో షాట్ కొడుతూ ఉత్సాహ పరుస్తున్న కరణం వెంకటేష్

చీరాల టౌన్: యువత చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని క్రీడాస్ఫూర్తి కలిగి ఉండటం వలన అన్ని రంగాల్లో రాణించవచ్చని వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని 24వార్డులో దండుబాట రోడ్డులోని జాలమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన 7 స్టార్ కిట్టీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఒక ఓటమిని విజయానికి తొలిమెట్టుగా చేసుకుని రాణించాలన్నారు. ప్రతినిధులు శేఖర్ రెడ్డి, రాజు, సుబ్బారెడ్డి, కె.ప్రసాద్‌రెడ్డి,బుజ్జి, రాజశేఖర్, సతీష్ తదితరులున్నారు.

నాయకుల మద్దతు

చీరాల రాజకీయాల్లో సీనియర్ నేతగా పేరుగాంచిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలగల దేవదానం దంపతులను కరణం వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తీసుకున్నారు. అలానే డాక్టర్స్ సెల్ జిల్లా నేత డాక్టర్ ఐ.బాబూరావు దంపతులను వెంకటేష్, సతీమణి గీత కలిశారు. ఎస్సీ నేత చింతా శ్రీను క్యాంప్ ఆఫీసులో వెంకటేష్‌ను కలిసి తన మద్దతు ప్రకటించారు. అలానే 30వార్డుకు చెందిన దేవరకొండ శ్రీను వెంకటేష్, పేరాల, చీరాలకు చెందిన ముస్లిం నాయకులు మద్దతు ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు, కౌన్సిలర్లు ఎబినేజర్, సత్యానందం, నాయకులు మేరిబాబు, వాసు, శ్రీను తదితరులున్నారు.

10 మంది వలంటీర్ల రాజీనామా

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని నాగండ్ల సచివాలయ పరిధిలో పని చేస్తున్న 10 మంది గ్రామ వలంటీర్లు బుధవారం తమ వ్యక్తిగత కారణాలు దృష్ట్యా రాజీనామా చేశారు. నాగండ్ల సచివాలయ కార్యదర్శి పాదిలి వెంకటేశ్వర్లు తమ రాజీనామాలను వారు సమర్పించారు. సచివాలయ పరిధిలో 12 మంది వలంటీర్లుండగా వారిలో 10 మంది తమ రాజీనామా సమర్పించారు. తమకు జీవనభృతిని కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ విజయం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.



బల్లికురవలో రాజీనామ చేసిన వలంటీర్లతో ప్రసాద రెడ్డి

ఉప్పుమాగులూరులో వలంటీర్ల రాజీనామా

బల్లికురవ: కుల, మత, పార్టీలకు అతీతంగా 5 సంవత్సరాలుగా గౌరవ వేతనంతో ఇంటింటికీ సేవలు అందిస్తున్న తమపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ దురుసుగా మాట్లాడుతున్నారని ఉప్పుమాగులూరు 1,2 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు వాపోయారు. తమను పెన్షన్ల పంపిణీ నుంచి తొలగించటం, సిమ్ కార్డులు వెనక్కు తీసుకోవటం పట్ల అసహనం వ్యక్తం చేస్తు బుధవారం సచివాలయా సెక్రటరీ సీహెచ్ వరప్రసాద్‌రెడ్డికి రాజీనామ పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారని ఆవెంటనే తామంతా విధుల్లో చేరి సేవలు అందిస్తామని వలంటీర్లు ప్రకటించారు. బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి ద్వారా అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు.



నాగండ్లలో రాజీనామాలు అందిస్తున్న వలంటీర్లు